# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




హీరోగా చేతన్ మద్దినేని ఇప్పటికే నాలుగైతు చిత్రాల్లో హీరోగా నటించాడు. ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ సారి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ధూం ధాం'తో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చారు. మరి అతని ప్రయత్నం ఏమేరకు ప్రేక్షకుల్ని మెప్పించింది.. ధూంధాం నిజంగానే దుమ్ము రేపిందా అన్నది రివ్యూలో ..

...సినిమాలో


తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | శనివారం 9-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం




# యాదాద్రి ఇకపై యాదగిరిగుట్ట

## యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు

**ప్రజాభూమి ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:**

ఇకపై యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా యాదాద్రికి చేరుకున్నారు. యాదగిరి గుట్ట ప్రధాన దేవాలయానికి చేరుకున్న సీఎం, యాదా ద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆపై ఆఖండ దీపారాదన చేశారు. ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులతో పలు అంశాలపై చర్చిం చారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుందని అన్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడా నికి కావాల్సిన చర్యలు చేపట్టాలని అన్నారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గోశాలలో గోసంరక్ష ణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని సూచిం చారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. గతంలో భక్తులు కొండపై నిద్ర చేసేందుకు అవకాశం లేదని గుర్తుచేశారు. కొం డపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు (మిగతా 2వ పేజీలో)



## నేనుండగా ఆర్టికల్ 370 పునరుద్ధరణ కుదరదు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ

హారాష్ట్ర ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి

ఇటీవల జమ్ముకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీల కూటమి గెలిచింది

ఆర్టికల్ పునరుద్ధరించడానికి జమ్ము కశ్మీర్ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ రాజ్యాంగం మాత్రమే పరిపాలిస్తుంది

ఆర్టిక ల్ 370ని ఎవరూ తిరిగి తీసుకురాలేరు

2

## సుందరికరణ పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం తగదు

### మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని



బ్యూటిఫికేషన్ పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం తగదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శు క్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్ పేట మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ ఆవేదన విన్నవించారు.

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సౌత్ ఇండియా షాపింగ్ మాల్, హనుమాన్ టెంపుల్, కనకదుర్గమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో అనేకమంది పేదలు ఎన్నో సంవత్సరాల నుండి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. జిహెచ్ఎంసి అధికారులు రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా షాపుల ముందు ఫుట్‌పాత్‌లను ఎత్తుగా నిర్మిస్తున్నారని దీనిద్వారా దుకాణదారులు, కష్టమర్‌లు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేపడుతున్న పనుల గురించి అధికారులు కూడా స్పష్టంగా చెప్పకపోవడం వలన వ్యాపారులు, ప్రజలు తీవ్ర గందరగోళానికి గురి కావాల్సి వస్తుందని చెప్పారు. (మిగతా 2వ పేజీలో)

## మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తాం: రేవంత్



2



**సీఎం రేవంత్‌కి 'మెగా' విషెస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు. ప్రధాన మంత్రి చిరంజీవి, మెగాస్టార్ చిరంజీవి ఏమన్నారంటే.. సీఎం రేవంత్‌కి 'మెగా' విషెస్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పుట్టిన రోజు జరుపుకుంటున్నారు.

7

## ఒక్క రోజైనా నిర్బంధాలు, అరెస్టులు లేకుండా పాలించండి

సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు హితవు

5



ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు స్పిన్నర్లపై కూడా అభిమానులు, మాజీలు, నిపుణులు మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ టీమిండియా క్రికెట్లు కీలకమైన సందేహాన్ని ఇచ్చాడు. ప్రాక్టీస్ చేయడం ఒక్కటే బ్యాటర్లు మెరుగుపడేందుకు ఉన్న ఏకైక మార్గమని అభిప్రాయపడ్డాడు.

8

'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి' అంటూ వచ్చిన వార్తను జత చేసిన కేటీఆర్

ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టే దమ్ముందా..?

మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?

కేటీఆర్ ట్వీట్



## నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అరెస్ట్ కోసం ఉవ్విళ్లూరు తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకిశాల ఘటనలో తనను టార్గెట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవి..?' అంటూ వెలుగు పత్రికలో వచ్చిన వార్తను తన ట్వీట్‌లో జత చేశారు. తన అరెస్ట్ కోసం సీఎం వేచి చూస్తున్నారని కేటీఆర్ (మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో నీరుగారి పోతుంది

### కేంద్ర ప్రభుత్వ పథకంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి అండగా నిలవటం కోసం తీసుకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ పథకం విశ్వకర్మ పథకం. కేంద్ర సర్కార్ తీసుకొచ్చిన పీఎం విశ్వకర్మ స్కీమ్ లో భాగంగా రూ. 3 లక్షల లోన్ పొంద వచ్చు. సాంప్రదాయ చేతిపనులు, చేతివృత్తు ల్లో నిమగ్నమైన వారికి ఆర్థిక సాయం చేసి వారి ఆర్థిక పురోగతికి నిర్దేశించిన ఈ పథకం తెలంగాణాలో నీరుగారి పోతుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వకర్మ పథకం అమలుపై అధికారులు దృష్టి పెట్టాలనీ, వచ్చే 45 రోజుల్లో పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయాలని, లేదంటే చర్యలు తప్పవని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. విశ్వకర్మ పథకం లక్ష్యాలకు అను గుణంగా అమలుకు చర్యలు (మిగతా 2వ పేజీలో)

## టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలకు ఎగ్జాం సెంటర్లు కేటాయింపు!

ఈ నెల 17, 18వ తేదీలలో పరీక్షలు

హాల్ టికెట్లు రెండు రోజుల్లో అందుబాటులోకి

నవంబర్ 10 నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు: కలెక్టర్ గౌతమ్

5



## కుటుంబ సర్వేకు ఆటంకాలు సృష్టిస్తే కఠిన చర్యలు

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరిక

2

## తప్పు చేస్తే పెద్దోళ్లే జైలుకు వెళ్లారు కేటీఆర్ ఎంత?

### అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



తప్పు చేస్తే పెద్దపెద్ద వాళ్లే జైలుకు వెళ్లారు.. ఇక కేటీఆర్ ఎంత? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ట్విట్టర్‌లో సీఎంకు శు భాకాంక్షలు చెబుతూ.. వెటకారంగా వ్యాఖ్యానం చేయడాన్ని మంత్రి కోమటిరెడ్డి తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అమెరికాలో చదువుకున్న కేటీఆర్‌కు కనీసం బుద్ధి లేదన్నారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కవితకు బెయిల్ వస్తుందని తెలిసి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రెండు రోజులు ముందే ఢిల్లీకి వెళ్లారని, (మిగతా 2వ పేజీలో)

ప్రజాభూమి



# మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తాం

### శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింప చేస్తాం

### రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:**

మూసీ ప్రక్షాళనకు ఎవరైనా అడ్డొస్తే బుల్డోజర్లతో తొక్కిస్తామని, శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింప చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా తన జన్మదినమైన గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానంతరం వలిగొండ మండలం, సంగెం వద్ద మూసి నది ఒడ్డున ఉన్న భీమలింగం శివయ్య కు పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు.

అనంతరం అక్కడే కులవృత్తులు, రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మూసిలో రూపాయి నాణెం వేస్తే అద్దంలా కనిపించేదని, అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషయంగా మారిందని పేర్కొన్నారు. అన్ని వృత్తుల వారు, రైతులు ఎంతో బాధలను అనుభవిస్తున్నారని, మహిళలు గర్భం దాల్చే పరిస్థితి లేదని, ఒకవేళ గర్భం దాల్చిన అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారని తెలిపారు. జపాన్ దేశంలోని హీరోసీమా నాగసాకి పై వేసిన అణు బాంబు కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసీ రూపంలో ఎదుర్కోబోతున్నామని తెలిపారు. మూసీ నది కాలుష్యం వల్ల ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో పంటలు పండే పరిస్థితి లేదని, రైతులకు సాగునీరు, తాగునీరు లేదని, ఒకప్పుడు పాడిపంటలతో కళ కళలాడిన మూసీ ప్రాంతం ఇప్పుడు మురికి కూపంగా మారిందన్నారు. ఒకప్పుడు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ ప్రాంతం ఇప్పుడు పంటలు పండక, చేతివృత్తులు నడవక, ప్రజలు వలస వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అలాంటి ఈ పరిస్థితిని ప్రజలు ఎదుర్కోకుండా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించి తన జన్మదినం రోజు నుండి పాద యాత్ర ప్రారంభించానని తెలిపారు. అందుకే ముందుగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పూజలు నిర్వహించి సంగెం వద్ద భీమలింగేశ్వరున్ని దర్శించుకుని పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, జనవరిలో వాడపల్లి నుండి మూసీ పాదయాత్రను ప్రారంభి స్తామని తెలిపారు. గోదావరిని మూసీతో కలిపి, మూసీ, ఈసా నదులను కృష్ణాలో అనుసంధానించే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. నవంబర్ 8న తన జన్మదినం కాదని, జన్మ ధన్యమైన రోజు అని చెప్పారు. మూసి ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడినా బుల్డోజర్లతో తొక్కిస్తామన్నారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో భీమ లింగం శివయ్య దర్శనానికి అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేము ల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువన గిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య తదితరులు మాట్లాడారు. అంతకుముందు సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల మట్టితో కుండలు తయారు కావటం లేదని, మూసి వల్ల వాసన వస్తున్నదని, తాము తయారుచేసిన కుండలు ఇచ్చుకుపోతున్నాయని, అందువల్ల మూసిని ప్రక్షాళన చేయాలని కోరారు. మరో గ్రామస్తుడు నాగరాజు మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల తాటి చెట్ల నుండి వస్తున్న కల్లును కూడా ఎవరు సేవించడం లేదని, రైతులు పంటలు పండిరచే పరిస్థితి లేదని,



ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో శివునికి మూసీ నది ద్వారా అభిషేకం జరిగేదని, ఇప్పుడు మురుగునీటి వల్ల అది సాధ్యం కావడం లేదని, అందువలన తిరిగి మూసి నీటితో శివాభిషేకం చేసేలా మూసీ ని ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రంపై సీఎం రేవంత్ చిత్రం



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సిరిసిల్లకు చెందిన కళాకారుడు హరిప్రసాద్ రేవంత్ పై అభిమానంతో పట్టు వస్త్రంపై రేవంత్ రెడ్డి చిత్రం వచ్చేలా నేసి అందరినీ అబ్బురపరచాడు. దాదాపు 5 రోజుల పాటు శ్రమించి హరిప్రసాద్ దీనిని తయారు చేశారు. నవంబర్ 8న తనకు రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం లభిస్తే ఆ వస్త్రాన్ని ముఖ్యమంత్రికి కానుకగా అందజేస్తానని హరిప్రసాద్ తెలిపాడు.

# కుటుంబ సర్వేకు ఆటంకాలు సృష్టిస్తే కఠిన చర్యలు

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరిక



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమగ్ర కుటుంబ సర్వేకు ఆటంకాలు కల్పించి నా, ప్రజల్లో అపోహలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరించారు. గత ప్రభుత్వం చేయించిన కుటుం బ సర్వే వివరాలు ఉండగా ప్రత్యేకంగా మళ్లీ ఎన్యూమరేష న్ అవసరమా అని బీఆరెస్ నేతలు ప్రశ్నిస్తు న్నారని, ఆ వివరాల మదింపు అప్పటి పాలకులు కోరు కున్న విధంగా జరిగిందని ఆరోపించారు. శుక్రవారం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, సమగ్ర కులగణన అనగానే గులాబీ, కమలం పార్టీలు ఆందోళన చెందుతున్నాయని, బలహీన వర్గాలకు న్యాయం జరగరాదన్నదే ఆ పార్టీల అభిమతమని శ్రీధర్ బాబు పేర్కొ న్నారు. 2011 తర్వాత పదేళ్లలో, 2021 లో జనాభా లెక్క లు సేకరించాల్సి ఉండగా మూడేళ్లయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాటవేస్తోందని శ్రీధర్ బాబు అన్నారు. అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక తోడ్పాటు అందించడానికే కుటంబ సర్వే చేపడుతున్నామని ఆయన వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మేలు జరిగే ఈ ఎన్యూమరేషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆరెండు పార్టీలు ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. జనాభా ప్రాతిపదిక న ప్రభుత్వ ఫలాలు అందరికీ చేర్చాలనే ప్రభుత్వ ఆశ యాన్ని గుడ్డిగా ఎందుకు తప్పు పడుతున్నారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించడా నికే వివరాలు సేకరిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని, గణన తర్వాత అర్హత ఉన్నా సామాజిక ప్రయోజనాలు అందని వారికి మేలు జరుగుతుందని తెలిపారు. కులగణను స్వాగ తించి, హర్షం వ్యక్తం చేస్తే మీకు రాజకీయ మనుగడ ఉంటుందని ఆయన బీఆరెస్, బీజేపీ పెద్దలకు సూచించారు.

ఎన్యుమరేషన్ జరిగే సమయంలో ప్రజలు ఇళ్లవద్దే ఉండి సహకరించాలని కోరారు.



## నేనుండగా ఆర్టికల్ 370 పునరుద్ధరణ కుదరదు..

### ప్రధాని మోదీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తానుండగా జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ కుదరదని ప్రధాని నరేంద్రమోదీ తేల్చి చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూలేలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. జమ్ముకశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 ని రద్దు చేసిందన్నారు. ఇటీవల అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీల కూటమి గెలిచిందన్నారు. అంతేగాక ఆర్టికల్ 370ని పునరుద్ధరించడానికి జమ్ముకశ్మీర్ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. దాంతో ఆ పార్టీ తీరును మహారాష్ట్రలో బీజేపీ నాయకులు ఎండగడుతున్నారన్నారు. తాను ఉన్నంత వరకు కశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ రాజ్యాంగం మాత్రమే పరిపాలిస్తుందని చెప్పారు. ఆర్టికల్ 370ని ఎవరూ తిరిగి తీసుకురాలేరని, జమ్ము కశ్మీర్‌లో కాంగ్రెస్ ఉద్దేశాలను మహారాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించే ప్రయత్నాలను దేశం అంగీకరించదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## నా అరెస్ట్ కోసం రేవంత్ రెడ్డి ఉవ్విళ్లూరుతున్నారు



(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కానీ, సుంకిశాల ఘటనలో మేఘా కృష్ణారెడ్డిని బ్లాక్ లిస్ట్ చేయడానికి ప్రభుత్వానికి దమ్ముందా..? మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేయడానికి దమ్ముందా..? ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ని తన ఈస్ట్ ఇండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసేయడానికి దమ్ముందా..? పై వాటిని చేసే దమ్ముందా..? లేదా..? చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓ ముఖ్యమంత్రి అయి ఉండి 'మేఘా'కు గులాంగిరీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు.

### అరెస్ట్ లను ఖండిస్తున్నా: కేటీఆర్

సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం చేపట్టిన మూసీ పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడంపై కేటీఆర్ మండి పడ్డారు. ఈ అరెస్ట్‌లను ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. ప్రజా పాలన అంటూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారి తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్‌లు, హౌస్ అరెస్ట్‌ల పేరుతో నిర్బంధానికి గురి చేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కుని ప్రభుత్వం కాల రాస్తోందన్నారు. ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలు వైఫల్యంపై నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. నిర్బంధం లోకి తీసుకున్న తమ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ కేటీఆర్ చేశారు.. సీఎం రేవంత్‌రెడ్డికి ట్విట్టర్‌లో బర్త్‌డే విషెస్ చెప్పిన కేటీఆర్.. నేను హైదరాబాద్‌లోనే ఉన్నాను.. మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావొచ్చు.. మీ బర్త్ డే సందర్భంగా కావాలంటే కేక్ కట్ చేయిస్తా.. ఛాయ్, ఉస్మానియా బిస్కెట్లు కూడా ఇస్తా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే.. ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్..

### సీఎం రేవంత్‌పై మండిపడ్డ కేటీఆర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు, పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే.. ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందించారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండు కు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబా ద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషుక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాంబాబు.. నీ అన్యాయానికి ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా! ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ విమర్శించారు.



### తప్పు చేస్తే పెద్దోళ్లే జైలుకు వెళ్లారు

## కేటీఆర్ ఎంత

(మొదటి పేజీ తరువాయి)

దీంతో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోయిందని విమర్శించారు. ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారని కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను మూసీ నది పక్కన చేసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర ముగిసిన అనంతరం నాగిరెడ్డి పల్లిలో జరిగిన బహిరంగ సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు ఉద్యమం సమయం నుంచి నాటకాలు ఆడుతూనే ఉన్నారని మండిపడ్డారు. ఉద్యమం సమయంలో తనకు అగ్గిపెట్టె దొరకలేదని హరీశ్‌రావు అన్నారని... ఆ రోజు మనం నమ్మి ఉండవచ్చు.. కానీ ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే బుల్టోజర్లకు అడ్డం పడతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.. అలా వస్తే వారి మీది నుంచి డోజర్లను పోనిస్తామని హెచ్చరించారు. తనను జైలుకు పంపిస్తే యోగా చేసి, పాదయాత్ర చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్యానించారు. పదేళ్లు సమయం ఇచ్చినా మూసీని ప్రక్షాళన చేయని బతుకు ఎందుకని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు.

## సుందరికరణ పేరుతో వ్యాపారులను..

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల తీరుతో చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని, తమ కుటుంబాలు వీధిన పడే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని, సంబంధిత అధికారులతో కలిసి శనివారం అమీర్ పేటలో పర్యటిస్తామని చెప్పారు. వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్మీత్ సింగ్, వైస్ చైర్మన్ ఉత్తమ్ రాజ్ పురోహిత్, అడ్వైజర్ అశోక్ పురోహిత్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో నీరుగారి పోతుంది

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని ఆదేశిం చారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో నేడు దిశ కమిటీ సమావేశంలో ఆయన ఈ మేరకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా విశ్వకర్మ పథకం లక్ష్యం నిరుగారిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకంకింద 18 వేల దరఖాస్తులు అందితే, కేవలం సుమారు ఆరు వందలమంది లబ్దిదారులకు మాత్రమే పథకం మంజూరయిందని పేర్కొన్నారు. వచ్చే 45 రోజుల్లో కార్యక్రమాన్ని గ్రౌండ్ చేయకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న లోన్లపై ఆరా సాంకేతిక సమస్యల పేరుతో పథకం అమలులో జాప్యం చేయవద్దని చెప్పారు. అలాగే జిల్లాలో మహిళలకు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న లోన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి కింద మహిళకు అందుతున్న లోన్లలో అలసత్వం లేకుండా వెంటనే వారికి అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఎడ్యుకేషన్‌లోన్లు విద్యార్థులకు అందించడంలో బ్యాంకర్లు విఫలం అవుతున్నారని అట్టి సమస్యలు లేకుండా వారికి లోన్లు మంజూరు చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ పనుల నిర్వహణపైనా అసంతృప్తి జీహెచ్ఎంసీ పరిధిలో స్వచ్ఛ భారత్ లో భాగంగా టాయిలెట్ మెయింటెనెన్సులో కూడా కనీస సౌకర్యాలు లోపించాయని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలులో కేంద్రంతో పాటూ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా నిధులివ్వాలని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. నగరంలో 2 వేల 2 వందల పైగా టాయిలెట్స్ ఉండగా, వాటి క్లీనింగ్, వాటి నిర్వహణ పై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజాభూమి



# పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ లక్ష్యం

### కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టేలు అందజేత..

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని నవాబుపేట పాలకేంద్రం అధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో కళ్యాణమస్తు పథకంలో భాగంగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారుడు గుల్ల లత -మొండయ్య ముదిరాజ్ ల కూతురు సౌజన్య వివాహానికి శుక్రవారం పుస్తెమట్టెలను పాలకేంద్రం సభ్యులు అందజేశారు.పుస్తె మట్టేలు అందజేసిన వారిలో రూట్ సూపెర్వైజర్ సీత రవి,పాలకేంద్రం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,డైరెక్టర్స్ గుల్ల రవి,పోతరవేణి రాజయ్య,గుల్ల నాగరాజు,కాసావేణి రాజయ్య, సంది రాములు,మర్రి బాలయ్య, మర్రి ఐలయ్య,మంద రవీందర్,దండి చంద్రయ్య, సెక్రటరీ కుమ్మం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన తుమ్మనపల్లి శ్రీనివాస్

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్**

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను తిమ్మాపూర్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు శాలువాతో సన్మానించారు.




# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బెజ్జంకి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు.రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోవాలని,తెలంగాణ రాష్ట్రంలో పేదలు, రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు అని తమ అభిమానాన్ని తెలియజేసారు.అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,ఏఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు బండిపెల్లి రాజు,పుల్ల పోచయ్య,పులి సంతోష్,నాయకులు రావుల నర్సయ్య,పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,అయిలేని శ్రీనివాస్ రెడ్డి,అక్కరవేణి పోచయ్య,లింగాల శ్రీనివాస్,జెల్ల ప్రభాకర్,కర్రావుల శంకర్,బోనగం రమేష్,జనగం శంకర్,పోతిరెడ్డి మధుసుధన్ రెడ్డి, కనగండ్ల జ్యోతి,ఎర్రల రాజు,వడ్లూరి పర్శరాములు,బోనగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీల దొంగలు అరెస్ట్

### కేసును ఛేదించిన పోలీసులు

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల వ్యవసాయ ట్రాక్టర్స్ బ్యాటరీస్, పట్టీల వరుస దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. కమిషనరేట్ పరిధిలోని పలు మండలాల్లో బ్యాటరీలు దొంగలిస్తూ ట్రాక్టర్ యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన దొంగలను శుక్రవారం అరెస్టు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వెంకట రమణ వివరాలను వెల్లడించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ఆదివారం నుంచి కమిషనరేట్ పరిధిలో ట్రాక్టర్స్ బ్యాటరీస్ పట్టిల దొంగతనాలకు సంబంధించి గన్నేరువరం మండలంలో రెండు, ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, మాన కొండూరులో ఒకటి శంకరపట్నంలో ఒకటి, కొత్త పల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయినట్లు తెలిపారు. దీనికి సంబంధించి కేసులో దొంగల నుంచి 39 ట్రాక్టర్ బ్యాటరీస్ 25 పట్టీలని రికవరీ చేశామని వీటన్నింటి విలువ సుమారు రూ. ఐదు లక్షల 20 వేల వరకు ఉంటుందన్నారు.



### నిందితుల అరెస్ట్..

కరీంనగర్ పరిసర ప్రాంతాలకు చెందిన ఐదుగురు నేరస్తులు బ్యాటరీస్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని, రామడుగు మండలంలోని వేదిర గ్రామానికి చెందిన సత్తు ప్రవీణ్‌తో పాటు అతని స్నేహితులు కరీం నగర్లో సెల్ఫ్ డ్రైవింగ్ కారు అద్దెకు తీసుకొని, ఆ కారు సహాయంతో చుట్టుపక్కల ఊర్లలో తిరుగుతూ ఎక్కడ ట్రాక్టర్లు ఆరుబయట పెట్టి ఉన్న వాటిని గుర్తించి, బ్యాట రీస్, పట్టీలను దొంగతనాలకు పాల్పడ్డారని ఏసీపీ వెంకట రమణ తెలిపారు.

నిందుతులు ఉపయోగించిన కారు, బ్యాటరీస్, హైడ్రాలిక్ పట్టీలను స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ తెలిపారు.

### జల్సాల కోసమే దొంగతనాలు

జల్సాలకు అలవాటు పడిన నిందితులు డబ్బుల కోసమే దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.నేరస్థులు అందరూ ఇంటర్మీడియట్ చదువుకు న్నారని, చెడు అలవాట్లకు అలవాటుపడి ఖర్చులకు డబ్బులు సరిపోక ట్రాక్టర్ దొంగతనాలకు పాల్పడ్డా రని అన్నారు.

### పక్కా సమాచారంతోనే కేసును ఛేదించిన పోలీసులు..

గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, కొండాపూర్ గ్రామాల్లో 16 ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగతనంపై సంబంధింత యజమానుల ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఎస్సై తాండ్ర నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నేరస్తుల గురించి ఆరా తీస్తుండగా వారి ఆచూ కీ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలు ఆధారంగా నేరస్తులు వాడిన కారును గుర్తించి ఆ కారు నెంబర్ ద్వారా నేరస్తులను పట్టుకున్నామని ఏసీపీ వెల్లడిం చారు. కేసును చాకచక్యంగా ఛేదించి, నెరస్థులని తొందరగా పట్టుకున్న పోలీసులను ఏసీపీ వెంకటరమణ అభినందించారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి





### కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాభూమి ప్రతినిధి,గంగాధర:**

మహిళల సమస్యలపై శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని కలెక్టర్ సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని పెద్ద ఆచంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు.శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా కలెక్టర్ సత్పతి హాజరై మాట్లాడారు. గర్భవతులకు బాలింతలకు తల్లులందరికి పోషకాహార ప్రాముఖ్యత గురించి చెప్పి, ఆరోగ్య మహిళ ప్రోగ్రాం గురించి తెలిపారు. తల్లులు పిల్లలు ఎవరూ కూడా రక్తహీనతకు గురికాకుండా ఉండాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు పాలు, ఖర్జూర,బెల్లం, పల్లీలు, నువ్వులు మొదలగు మంచి బలమైన పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. అంగన్వాడి సెంటర్లకు, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలందరినీ పంపించాలని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్ లకు ఎవరు వెళ్లకూడదని, ప్రతి ఒక్క గర్భవతి ప్రభుత్వ హాస్పిటల్లోనే డెలివరీ కావాలని, మాతా శిశు దావఖానలోనే నార్మల్ డెలివరీకి అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ మంచి పోషకాహారం తీసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, ప్రీ స్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు జరిపించారు. ఈ సమావేశానికి కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సరస్వతీ, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, కస్తూరి, రాము , జనార్దన్, సూపర్వైసర్ రేణుక, స్కూల్ టీచర్స్, విలేజ్ సెక్రటరీ స్వప్న, అంగన్వాడీ టీచర్లు జమున,లలిత తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు



# మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి, వేములవాడ రూరల్:**

హన్మాజిపేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోనిలో హన్మాజిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైధ్యాధికారి దివ్య శ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ సీనియర్ సైఖ్యాట్రిస్ట్ పిల్లలలో మానసిక ఎదుగుదల, డ్రగ్ ఆడక్షన్, మాదకద్రవ్యల వినియోగం పై అవగాహనా కల్పించి నంబర్ 14416కి కాల్ చేసి తమ సమస్యను తెలిపి దానికి సంబందించిన పరిష్కారం లభిస్తుందాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీకాంత్ రావు, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి**




బెజ్జంకి మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా నిర్వహించి మండల విద్యాధికారికి విన తి పత్రం ఇచ్చారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పైన కోడిగుడ్లు పెట్టాలని అధికారుల ఒత్తిడి,కోడిగుడ్డుకు ప్రభుత్వం ఐదు రూపాయలు చెల్లిస్తే,బయట మార్కెట్లో ఆరున్నర రూపాయలకు దొరుకుతుందని,వీటిని ప్రభుత్వ మే సప్లై చేయాలని లేదా ప్రభుత్వం కోడిగుడ్ల రేట్లు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత కార్మిక విభాగం (ఏఐటీయుసి) రాష్ట్ర సహాయ కార్యదర్శి మీసం లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేల రూపాయల జీతాన్ని ఇస్తానని ఎన్నికల మేనిఫె స్టోలోనీ వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయా లని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచక ఐదు సంవత్సరాలు అవుతుందని, ప్రభుత్వంలో సంవత్సరానికి రెండుసార్లు నిత్యవసర సరుకులు ధరలు పెరిగిన, కార్మికుల జీతభత్యాలు మాత్రం పెంచ లేదని, పిల్లలకు మెస్ బిల్లులు పెంచలేదని వెంటనే పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

మా కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించని ఎడల జనవరి నుంచి సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికులకు డ్రెస్ కోడ్ అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్టు,తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఎంఈఓ ల ద్వారా ఐడెంటి కార్డులు ఇవ్వాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,గత 23 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులు కట్టెల పొయ్యి మీద వంటలు వండటం వలన అనారోగ్యాల పాలైఎంతో మంది కార్మికులు హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారని,నిత్యవసర సరుకులు గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లా డుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కిరాణా షాపులో లక్షల కొద్ది అప్పులు చేసి పిల్లలకు నాణ్యమైన తిండి పెడుతున్నారని, వారికి జీతాలు పెంచి ఆదుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు సూరవ్వ, రామవ్వ,రాజవ్వ అనిత,లక్ష్మి,సరిత,రేణుక,వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- బెజ్జంకి మండల కేంద్రంలో మరమ్మతులు
- విద్యుత్ శాఖ ఏడిఈ సుధీర్ బాబు

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి**

బెజ్జంకి మండల కేంద్రంలోని 33 కేవీ పీడర్ మరమ్మతులో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గం.వరకు 33/11 కేవీ తోటపల్లి మరియు దాచారం సబ్ స్టేషన్లకు ఇన్ కమింగ్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ సుధీర్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు తోటపల్లి, దేవక్క పల్లి, వీరాపూర్, దాచారం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.



ప్రజాభూమి

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..

ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు దగ్గరగా పరిపాలన చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలు, రైతన్నల సంక్షేమదేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అంచలంచలుగా ఎదిగిన సీఎం రేవంత్ రెడ్డి మాలాంటి యువతకు ఆదర్శమని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్ రెడ్డికి మరోసారి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొక్కిస శ్రీనివాస్, మండల యూత్ నాయకులు గొట్టే రఘుబాబు, వరకోలు సంతోష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఠాకూర్ రాణ ప్రతాప్ సింగ్, తాజామాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ మాడ శ్రీనివాస్, విజాక్ కన్వీనర్ కంది నాగరాజు, పిల్లి కొమురయ్య, నార్లపురం మల్లేశం, కాసిం, పిల్లి వెంకటేశం, పిల్లి స్వామి, గుళ్ళ రాజు, మ్యకాల రాజేందర్, కంది వేణు, సంధి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదినం వేడుకలు జరుపుకోవాలని కోరారు.




### చిన్నముల్కనూరులో

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న ముల్కనూర్ గ్రామ చౌరస్తాలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సందడి మధ్య సీఎం జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేస్తూ ఆదర్శ పాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. మూసీ నది ఒడ్డున సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్, మాజీఉపసర్పంచ్ సాంబారి బాబు, పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల రాములు, నాయకులు ఇరుకుల ఆనంద్, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, వంగపల్లి సాయిలు, బుస చంద్రయ్య, పైడిపల్లి చంద్రయ్య, మారెళ్ళ స్వామి, గట్టు రమేష్, మర్రి శ్రీనివాస్, బరిగేల మధుకర్. పైడిపల్లి సతీష్, లేంకల మహేష్, మర్రి రాజు, గుండా రాములు, పందిపెల్లి శ్రీనివాస్, పందిపెల్లి నవీన్, దొబ్బల మధు, జంగం శేఖర్, పందిపెల్లి సూరవ్వ, పందిపెల్లి అశోక్, అంబిగల్లా బాబు, భూత్కూరి శంకర్, అనంతుల రమేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. చిన్న ముల్కనూరు గ్రామస్తుల తరఫున, కాంగ్రెస్ పార్టీ తరఫున మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### లిగంగాధరలో ..



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గంగాధర మండలం మధుర నగర్ ఎక్స్ రోడ్డు లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురమల్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### తిమ్మాపూర్‌లో....

తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ చౌరస్తా లో ప్రియతమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఎమ్మెల్యే కవ్వంపెలి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కరీంనగర్ ప్రదానసుపత్రిలో తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తోందనీ చెప్పారు ఇప్పటికే రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందన్నారు ఈ కార్యక్రమం లో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండలాధ్యక్షుడు మోరెపల్లి రమణా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రమేష్, ఎస్ ఎల్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గన్నేరువరంతో పాటు గుండ్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కొమ్మెర రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెరవీందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం, నాయకులు ఎర్రల రాజయ్య, బొల్లి రవీందర్, బొల్లి శంకరయ్య, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ చాడ మౌనిక ,సతీష్ రెడ్డి, కాలువ పెద్ద కొమురయ్య, హనుమాన్ల శ్రీనివాస్‌రెడ్డి, రేవోజు కృష్ణమాచారి, వంగల ముత్యంరెడ్డి, కైరోజు సత్యనారాయణ, చాడ లక్ష్మారెడ్డి, మహమ్మద్ హకీమ్, వంగల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




### గన్నేరువరంలో....

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముసుకు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఉపేందర్ రెడ్డి ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో చిటకూరి అనంత రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, బేతేల్లి రాజేందర్ రెడ్డి, న్యాలపట్ల కనకయ్య, హనుమండ్ల నర్సయ్యతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి,గన్నేరువరం:

చీమలకుంట పల్లెలో తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత విప్లోద్యమ నేత సిపిఐ ఎంఎల్ పార్టీ అగ్రనేత సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిస్టు మేధావిగా కమ్యూనిస్టు విప్లవకారుల నాయకుడిగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఎన్నో పోరాటాలు చేసి ప్రజల మధ్యలో ఎర్రజెండా నీడలోనే అమరులైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మరణించి నేటికీ సంవత్సరాలు గడుస్తున్నాయి కామ్రేడ్ సి పి కర్నూలు జిల్లా వెలుగోడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి మద్రాసులో ఇంజనీరింగ్ చదువుతుండగా బ్రిటిష్ సామ్రాజ్యం వాదానికి వ్యతిరేకంగా సాగుతున్న భారత జాతి ఉద్యమానికి చలించి పోయి కామ్రేడ్ సి పి రెడ్డి ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే ఆపేసి జాతీయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడని, 1949లో జరిగిన అధికార మార్పిడి ద్వారా ప్రజానీకానికి ఒరిగేది ఏమీ ఉండదని సమ సమాజ స్థాపన ద్వారానే భారత ప్రజలకు నిజమైన విముక్తి లభిస్తుందని దృఢంగా విశ్వసించిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు అహర్నిశలు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ అభివృద్ధికి కృషి చేస్తూ అనతి కాలంలోనే కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ఎదిగారని, కామ్రేడ్ సి పి రెడ్డి నిరంతరం అధ్యయనం చేస్తూ మార్క్సిస్టు మేధావిగా త్యాగశీలిగా పేరొందిన వీరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని కొనియాడారు . రైతు కూలీ సంఘం అధ్యక్షుడు బామండ్ల రవీందర్, కార్యదర్శి మాశం ఆంజనేయులు, బామండ్ల కనకయ్య, నర్సయ్య, ,మల్లేశం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :

గన్నేరువరం మండల పరిధిలోని మైలారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభను నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నప్రాసన, శ్రీమంతం నిర్వహించినారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం, ఆరోగ్యం పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామాజాచార్యులు, సీడిపీఓ శ్రీమతి, ఎంపీ ఓ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రత్ సుల్తానా, ఏపీఎం లావణ్య, ఏన్ఎం భూలక్ష్మి, ఆశావర్కర్ కవిత, అంగన్వాడీ టీచర్ పద్మ, ఏఎస్ ఓ, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ , ఐకెపి మహిళలు తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.



## గన్నేరువరంలో విదేశీయుల పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి, గన్నేరువరం:

గన్నేరువరం మండల కేంద్రంలో శుక్రవారం అమెరికా దేశస్తులు పర్యటిం చారు. అమెరికాలో స్థిరపడ్డ ద్వారంపూడి రాజీవ్ రతన్ రెడ్డి తన అమ్మమ్మ ఊరు గన్నేరువరంకు అమెరికాకు చెందిన కెవిన్, హెలెన్ ,హాలి, కార్లీ , నలుగురు మిత్రులను తీసుకొచ్చారు. గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మో హన్, మండల అధ్యక్షుడు పుల్లెల రాము వారికి స్వాగతం పలికి, పూల దండలు షాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గన్నేరువరం లోని పంట పొలాలను, వ్యవసాయ బావులను, పండ్ల తోటలను, డైరీ ఫారంను, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, ఊర చెరువుతో పాటు ఎల్ఎండి బ్యాక్ వాటర్ అందాలను చూపించారు. దీంతోపాటు గంగిరెద్దు, మేక పిల్లతో ఫోటోలు దిగి పల్లెటూరు జీవన విధానాన్ని అడిగి తెలుసుకొని పల్లెటూరి వాతావరణం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేసారు. గ్రామంలో కొంతమందికి ఆర్థిక సహాయం చేసి పలువురు గ్రామస్థులతో అమెరికా వాసులు ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి శారద ,భిక్షు పాపయ్య ,రాజేంద్ర చారి పాల్గొన్నారు.

## 15 బ్యాంకులు శాశ్వతంగా మూసేస్తున్నారు!

### బ్యాంకులను మెర్జ్ చేయడానికి మళ్లీ చర్యల చేపట్టిన కేంద్ర ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న గ్రామీణ బ్యాంకులను మెర్జ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. 43 బ్యాంకులను 28కి చేయాలని పరిశీలిస్తోంది. దీంతో ఇకపై దేశం మొత్తం మీద మరో 15 బ్యాంకులు మూతపడనున్నాయని సమాచారం. మీకు గ్రామీణ బ్యాంకులో బ్యాంకు అకౌంట్ ఉందా? అయితే మీరు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాలి. దీని కోసం 15 బ్యాంకుల పేర్లు ఇప్పటికే సిద్ధమైనట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రం.. ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో మొత్తం 43 గ్రామీణ బ్యాంకులు పనిచేస్తున్నాయి. ఈ సంఖ్యను 28కి తగ్గించాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనానికి సంబంధించి ఇప్పటికే మూడు దశలు పూర్తయ్యాయి. నాలుగో దశ గురించి కేంద్ర ఆర్థిక శాఖ చర్యలు ప్రారంభించింది.

# ఒక్క రోజైనా నిర్బంధాలు, అరెస్టులు లేకుండా పాలించండి

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు హితవు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

కనీసం మీరు పుట్టిన ఈ ఒక్క రోజైనా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు లేకుండా పాలన కొనసాగించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్ రెడ్డి సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేసినంత మాత్రాన సీఎం పాదయాత్రకు ప్రజల మద్దతు లభించదని



పేర్కొన్నారు. ముఖ్యమం త్రి మూసీ పాదయాత్ర.. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ మురికి కూపంగా మారడానికి 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనే కారణమన్నారు. పాదయాత్ర కాదు, పాప పరిహారయాత్ర చేసినా మీ కాంగ్రెస్ పార్టీ పాపం పోదన్నారు. పేదల గూడు కూల్చింది ఒక దగ్గర, పాదయాత్ర చేసేది మరొక దగ్గరని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చి, నల్లగొండలో పాదయాత్ర చేస్తారా! అని ప్రశ్నించారు. దమ్ముంటే హైదరాబాద్ నుంచి పాద యాత్ర మొదలు పెట్టాలని సవాల్ విసిరారు. మీ పాదయాత్రకు ప్రజల మద్దతే ఉండి ఉంటే, ఈ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఎందుకని ప్రశ్నించారు. మీ 11 నెలల పాలనే కాదు, మీ పాదయాత్ర కూడా నిర్బంధాల మధ్య కొనసాగుతు ఒడడం దురదృష్టకరమని విమర్శించారు. అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# జర్నలిస్టు సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

## మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుగ్గా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# వేట మొదలైంది... స్పీడు పెంచిన బాబు

- మీడియా పేరుతో పరార్... వలపన్ని పట్టుకున్న ఖాకీలు
- వైఎస్ భారతి పిఏ వర్రా రవీంద్ర రెడ్డి అరెస్ట్
- సోషల్ మీడియలో అసభ్యకర పోస్టులు ఫలితం

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

మీడియా ప్రతినిధి అంటూ కడపజిల్లా పోలీసుల నుండి తప్పించుకున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కార్యకర్త, వైఎస్ భారతి వ్యక్తిగత సహాయకుడు వర్రా రవీందర్‌రెడ్డిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో నాలుగు రోజుల క్రింత కడప జిల్లా పోలీసులు విచారణకు పిలిచి, 41ఏ నోటీసులు ఇచ్చి విచారిస్తున్న సమయంలో రవీందర్‌రెడ్డి మీడియా ప్రతినిధి అంటూ పోలీసులు కళ్లుగప్పి తప్పించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లతో పాటు వైఎస్ షర్మిళపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైఎస్ భారతి వ్యక్తిగత సహాయకుడు రవీంద్ర రెడ్డిని ఆంధ్ర– తెలంగాణ సరిహద్దులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాలుగు రోజుల కిందట కడప పోలీసుల నుంచి రవీందర్ రెడ్డి తప్పించుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని లంబాడ తండాలో ఒక పాడుబడ్డ ఇంటి దొడ్లో వర్రా రవీంద్రరెడ్డి దాక్కున్నడు. ఆ పాడుబడిన ఇంటి పెరటిదొడ్లో నుంచి రవీంద్రరెడ్డి ఫేస్బుక్ ఓపెన్ చేయడంతో పోలీసులకు అలర్ట్ వచ్చింది. దీంతో వలపన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు రవీందర్ రెడ్డిని చుట్టుముట్టిన సమయంలో, కట్ డ్రాయర్, బనియన్ మీద ఉన్నాడు. దాక్కొన్న దొడ్లోనే అన్నం తింటూ పోలీసులకు పట్టుబడ్డాడు. సోషల్ మీడియాలో వర్రా రవీంద్రరెడ్డి అనుచిత పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే. అదులపులోకి తీసుకున్న అనంతరం పోలీసులు కడపకు రవీందర్‌రెడ్డిని తీసుకువెళ్లారు. కడప జిల్లా పోలీసుల నుండి 4 రోజుల క్రితం తప్పించుకోవడంతో ఆయనను తిరిగి కడపకు తీసుకువెళ్లారు. గత నాలుగు రోజులు క్రితం అదుపులోకి తీసుకున్న కడప పోలీసులు 41ఎ నోటీసులు జారీ చేసి వదిలేశారు. అదే సమయంలో పోలీసులతో తాను మీడియా ప్రతినిధి అంటూ అన్నమయ్య జిల్లా పోలీసుల నుంచి జారుకున్న వర్రా రవీందర్‌రెడ్డి తప్పించుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న వర్రా అదృశ్యం కావడంతో కడపజిల్లా పోలీసులు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశారు.

అనంతపురం జిల్లా: పోలీసుల అదుపులో బెలుగుప్ప మండలం నక్కలపల్లికి చెందిన సంజీవరెడ్డి. సీఎం చంద్రబాబుపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును ట్యాగ్ చేస్తూ సంజీవరెడ్డి కామెంట్స్. చంద్రబాబుపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన పుట్టపర్తికి చెందిన యువకుడు. పుట్టపర్తి యువకుడి పోస్టును ట్యాగ్ చేస్తూ వ్యాఖ్యలు చేసిన సంజీవరెడ్డి. సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకొని పుట్టపర్తి పీఎస్‌కు తరలించిన పోలీసులు. ఆగస్టులో నమోదైన కేసులో సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ పై అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ నేత ఇంటూరి రవికిరణ్ పై తూర్పు గోదావరి జిల్లా ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

# జీవన్‌దాన్ నోడల్ అధికారిగా డాక్టర్ శ్రీభూషణ్ రాజు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:



నిజామ్ వైద్య విజ్ఞాన సంస్థ(నిమ్స్) నెఫ్రాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ భూషణ్ రాజును జీవన్ దాన్ నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించింది. శుక్రవారం ఈ మేరకు డీఎంఈ కార్యాలయంలో డీఎంఈ డాక్టర్ ఎన్ వాణి నియామక పత్రాన్ని అందజేశారు. జీవన్ దాన్ నోడల్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న శ్రీ భూషణ్ రాజు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. అంతే కాకుండా జీవన్ దాన్ పథకం కింద అర్హులైన వారికి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ మార్పిడి ఆపరేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు పారదర్శకంగా ఉండేలాగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు శ్రీ భూషణ్ రాజును అభినందించారు.





# సీఎం పుట్టినరోజు.. రమేష్ రక్తదానం.

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నాంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిరోజ్ ఖాన్ కి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు కూడా నిర్వహించి ప్రాణపాయ పరిస్థితుల్లో ఉన్న వారికి బ్లడ్ డొనేట్ చేయటం వల్ల వాళ్లకు వెలుగుని ఇచ్చిన వాళ్ళం అవుతామని చెప్పారు.



# సుందరి కరణ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం తగదు

## మాజీ మంత్రి ,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

బ్యూటిఫికేషన్ పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం తగదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమీర్ పేట మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ ఆవేదన విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌత్ ఇండియా షాపింగ్ మాల్, హనుమాన్ టెంపుల్, కనకదుర్గమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో అనేకమంది పేదలు ఎన్నో సంవత్సరాల నుండి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. జిహెచ్ఎంసి అధికారులు రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా షాపుల ముందు ఫుట్ పాత్ లను ఎత్తుగా నిర్మిస్తున్నారని దీనిద్వారా దుకాణదారులు, కష్టమర్ లు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేపడుతున్న పనుల గురించి అధికారులు కూడా స్పష్టంగా చెప్పకపోవడం వలన వ్యాపారులు, ప్రజలు తీవ్ర గందరగోళానికి గురి కావాల్సి వస్తుందని చెప్పారు. అధికారుల తీరుతో చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని, తమ కుటుంబాలు వీధిన పడే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని, సంబంధిత అధికారులతో కలిసి శనివారం అమీర్ పేట లో పర్యటిస్తామని చెప్పారు. వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్మిత్ సింగ్, వైస్ చైర్మన్ ఉత్తమ్ రాజ్ పురోహిత్, అడ్వైజర్ అశోక్ పురోహిత్ తదితరులు ఉన్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల కేటాయింపు

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 115 పరీక్షా కేంద్రాలు - కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:

తెలంగాణ గ్రూప్ 3 పరీక్షలు సమీపిస్తున్నాయి. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు మరో రెండు రోజుల్లో అభ్యర్థులకు అందుబాటులోకి రానున్నాయి. రేపటి నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇక గ్రూప్ 3 పరీక్షలు ఈ నెల 17, 18వ తేదీలలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 115 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దాదాపు 65,361 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు రెండు సెషన్లలో ఉంటాయని నవంబర్ 17న పేపర్-1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు జరుగుతుందని తెలిపారు.

ఇక నవంబర్ 18న పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలా మొత్తం 3 పేపర్లకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గ్రూప్ 3 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ నుంచి కమిషన్ వెబ్సైట్ నుంచి హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. హాల్ టికెట్ల డౌన్లోడ్లో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే TGPSC టెక్నికల్ హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 040-2354 2185 లేదా 040-2354 2187 సంప్రదించాలని లేదా HELPDESK@TSPSC.GOV.INకు ఇమెయిల్ చేయవచ్చని సూచించారు.

### ఓయూ పరిధిలో పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సులన్నింటికీ పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడగించినట్లు వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర అన్ని కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈనెల 14వ తేదీలోగా సంబంధిత కాలేజీల్లో చెల్లించాలని సూచించారు. రూ.500 అపరాధ రుసుముతో ఈనెల 18వ తేదీ వరకు చెల్లించవచ్చని ప్రొఫెసర్ రాములు తెలిపారు. డిగ్రీ పరీక్షలు వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్ష తేదీలతో కూడిన పూర్తి షెడ్యూల్ ను త్వరలోనే ప్రకటిస్తామని, ఇతర వివరాలకు ఓయూ అధికారిక వెబ్సైట్ లో చూడవచ్చునని సూచించారు.



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో స్వల్ప లాభాలతో మొదలై, నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలో బెంచ్‌మార్క్ ప్రధాన సూచీలు మొత్తం రెడ్‌లోనే ఉన్నాయి. అయితే ఆయా సూచీలు ఏ మేరకు తగ్గాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.



# పెట్టుబడిదారులకు షాక్..

దేశీయ స్టాక్ మార్కెట్లుఈరోజు సెన్సెక్స్, నిఫ్టీ సహా దాదాపు సూచీలు మొత్తం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. అగ్రరాజ్యం అమెరికాలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత నిన్న పుంజుకున్న స్టాక్ మార్కెట్లు, ఈరోజు మాత్రం తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల సమయంలో సెన్సెక్స్ 77 పాయింట్లు క్షీణించి 79,464.82 వద్ద, నిఫ్టీ 40 పాయింట్లు తగ్గిపోయి 24,159.05 పరిధిలో ట్రెడయ్యాయి. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 304 పాయింట్లు తగ్గుముఖం పట్టగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 373 పాయింట్లు పడిపోయింది. దీంతో మదుపర్లు కొన్ని గంటల్లోనే వేల కోట్ల రూపాయలను నష్టపోయారు.

**టాప్ 5 స్టాక్స్**

ఈ నేపథ్యంలో ప్రస్తుతం ట్రెంట్, , డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, కోల్ ఇండియా, రిలయన్స్ కంపెనీల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉండగా, టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హిందాల్కో, టెక్ సంస్థల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉన్నాయి. ఈరోజు పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు 2.5% పెరుగుదలతో ట్రేడవుతున్నాయి. నిఫ్టీ 50లో 50 స్టాక్‌లలో తొమ్మిది మాత్రమే గ్రీన్‌లో ట్రేడవుతున్నాయి. లాభాల్లో ఇన్ఫోసిస్ (1.27 శాతం వృద్ధి) ముందుంది. సెక్టార్లలో ఐటీ ఇండెక్స్ అత్యధికంగా 1 శాతం పెరిగి, మెటల్, ఫార్మా, హెల్త్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అన్ని ఇతర రంగాల సూచీలు నష్టాలతో ట్రేడవుతున్నాయి. ఇండెక్స్ 1.07 శాతం పడిపోయింది.

**లాభాల ప్రకటన**

మరోవైపు తాజాగా లుపిన్ నికర లాభాన్ని ప్రకటించింది. ఇది గత సంవత్సర కాలంలో రూ.490 కోట్ల నుంచి రూ.850 కోట్లకు పెరిగింది. 23లో రూ.5,040 కోట్లతో పోలిస్తే ఈ త్రైమాసికంలో ఆదాయం రూ. 5,670 కోట్లకు చేరుకుంది. కంపెనీ రూ. 1,340 కోట్లకు పెరిగింది. ఇంకోవైపు కొచ్చిన్ షిప్‌యార్డ్ కూడా 25 నికర లాభాన్ని రూ. 193 కోట్లుగా నివేదించింది. ఇది గత ఏడాది ఇదే కాలంలో రూ. 200 కోట్లు. ఈ త్రైమాసికంలో ఆదాయం క్యూ2ఎఫ్‌వై25లో రూ.954 కోట్ల నుంచి రూ.1,097 కోట్లకు పెరిగింది. కంపెనీ రూ. 196 కోట్లుగా ఉంది.

**తగ్గిన రేట్లు**

ఇది మునుపటి సంవత్సరంలో రూ. 195 కోట్ల నుంచి స్వల్పంగా పెరిగింది. మార్జిన 23లో 20.43 శాతంతో పోలిస్తే 17.87 శాతానికి తగ్గింది. ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ. 4 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది. అమెరికా ఫెడ్ గురువారం 25 బేసిస్ పాయింట్ల మేర రేట్లను తగ్గించింది. ధర ఒత్తిళ్లు మునుపటి వాటితో పోలిస్తే పురోగతి సాధించాయని పేర్కొంది. ఈ అంశం కూడా స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించింది. మరోవైపు దేశంలోని మహారాష్ట్ర, ఎన్నికల అంశం కూడా స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ లిమిడెట్ షేర్లు భారీగా కుంగాయి. శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో ఈ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థల పైనా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మూడేళ్ల పాటు నిషేధం విధించిన నేపథ్యంలో షేర్లు 5 శాతం మేర నష్టపోయాయి.

# లోయర్ సర్క్యూట్‌కు రిలయన్స్ పవర్ షేర్లు

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఈసీఐ తాజాగా ప్రకటించింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేశామని, రిలయన్స్ పవర్‌పై మూడేళ్ల పాటు నిషేధం విధిస్తూ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

**స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల్లో అప్రమత్తంగా**

తాజా నిర్ణయంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఎస్ఈసీఐ నిర్వహించే బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు రిలయన్స్ పవర్‌కు వీలుండదు. ఈ ప్రకటన కంపెనీ షేర్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో నేటి ట్రేడింగ్ బీఎస్ఈలో 4.99శాతం నష్టపోయి రూ.41.47 వద్ద, ఎన్ఎస్ఈలో 5శాతం కుంగి రూ.41.58 వద్ద లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఆగస్టులోనే మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో రూ.25 కోట్ల జరిమానా విధించింది. అయితే అక్టోబర్‌లో సెక్యూరిటీ అప్పిలేట్ ట్రైబ్యునల్ సెబీని పెనాల్టీ వసూలుచేయకుండా ఆపినప్పటికీ.. ఆయనపై నిషేధం కొనసాగుతోంది.

# కార్డు బిల్లు కనీస మొత్తమా? వాయిదాల్లోనా?

రాజేశ్ ఇటీవలే రూ.1.5లక్షల విలువ చేసే టీవీని క్రెడిట్ కార్డుపై కొన్నారు. ఒకేసారి బిల్లు చెల్లించాలని అనుకున్నా, అనివార్య పరిస్థితుల్లో కట్టలేకపోయారు. వ్యవధి నాడు కనీస మొత్తం చెల్లించి, అప్పటికి కాస్త ఉపశమనం పొందారు. ఇది చాలామందికి ఎదురయ్యే అనుభవమే. మరి, దీనికి బదులుగా వాయిదాల్లో చెల్లించే ఏర్పాటు (ఈఎంఐ) చేసుకుంటే బాగుంటుందా?



క్రెడిట్ కార్డులను ఉపయోగించి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసిన తర్వాత వాటిని చెల్లించడం కొన్నిసార్లు కష్టం కావచ్చు. ఆదాయానికి మించి కార్డుతో ఖర్చు చేయొద్దని నిపుణులు సూచిస్తూనే ఉంటారు. తప్పనిసరి పరిస్థితుల్లో అంటే ఆరోగ్య అత్యవసరాల్లోనే దీనికి మినహాయింపు. ఇలాంటి సందర్భాల్లో నెలవారీ కనీస మొత్తం చెల్లిస్తూ ఉండటం కన్నా, ఈఎంఐగా మార్చుకోవడం తెలివైన పని. కనీస మొత్తం చెల్లిస్తూ ఉంటే కార్డు బాకీ ఎప్పటికీ తీరే అవకాశం ఉండదు. పైగా కనీస మొత్తం చెల్లించినప్పుడు మిగిలిన బాకీపై వడ్డీ 30-40 శాతం వరకూ పడుతుంది. దీనికి బదులుగా ఈఎంఐగా మార్చి, నెలకు ఆ మొత్తాన్ని కడుతుంటే.. నిర్ణీత వ్యవధిలోగా బాకీని తీర్చేయొచ్చు.ఈఎంఐగా మార్చినప్పుడు బాకీపై 14-18 శాతం వరకే వడ్డీ ఉంటుంది. అంటే, వడ్డీ భారం తగ్గుతుందన్నమాట. అదే సమయంలో మనం చెల్లిస్తున్న వాయిదా ప్రకారం క్రెడిట్ కార్డును తిరిగి వాడుకునేందుకూ వీలవుతుంది. పెద్ద మొత్తంలో ఉన్న క్రెడిట్ కార్డు బాకీని ఈఎంఐగా మార్చుకునే ముందు వడ్డీ ఎంత మేరకు విధిస్తున్నారన్న సంగతి చూసుకోండి. కొన్ని బ్యాంకులు 24 శాతం వరకూ వడ్డీ వసూలు చేసే అవకాశం ఉంది. మీ దగ్గర డబ్బు ఉన్నప్పుడు ముందుగానే బాకీ తీర్చేస్తే రుసుమూ విధించే ఆస్కారం ఉంది. కొన్నిసార్లు రివార్డు పాయింట్లు, నగదు వెనక్కిలాంటి ప్రయోజనాలూ దూరం అవుతాయి. ఇలాంటి నిబంధనలన్నీ ముందుగానే తెలుసుకొని ఉండాలి. కార్డు బిల్లును వాయిదాల్లో చెల్లించినప్పుడు క్రెడిట్ స్కోరుపైనా కొంత మేరకు ప్రభావం పడే అవకాశంఉంది.

# జీవితకాల కనిష్ఠానికి రూపాయి విలువ



అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ (శుక్రవారం) ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో 84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడింగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే.వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రెడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు.యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిం దని, ఆర్బీఐ నిర్ణయం ఎ లా ఉంటుందో చూడాలన్నారు.



# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

మీరు ఈరోజు బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే మీకు గుడ్ న్యూస్. ఎందుకంటే బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. ఏ మేరకు తగ్గాయి. ఎక్కడెక్కడ ఎంత ఉన్నాయనే విషయాలను ఇక్కడ చుద్దాం.దేశంలో పెళ్లిళ్ల సీజన్ మొదలైన నేపథ్యంలో బంగారం , వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి గుడ్ న్యూస్. ఎందుకంటే ఇటివల భారీగా పెరిగిన ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. అంతేకాదు గత కొన్ని రోజులుగా 80 వేలకుపైగా ఉన్న పసిడి ధరలు అమాంతం పడిపోయాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 8న ) ఉదయం 6.27 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1,810 తగ్గి రూ. 78,550కి చేరుకుంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 71,990కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 78,700కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ.72,140కి స్థాయికి చేరింది. ఇదే సమయంలో వెండి ధరలు మాత్రం కిలోకు ఏకంగా 3 వేల రూపాయలు తగ్గాయి.

# డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్..

మారుతీ సుజుకీ డిజైర్ ఫైవ్‌స్టార్ రేటింగ్ పొందింది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైర్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతీ సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ.. డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం గమనార్హం. స్వచ్ఛందంగా మారుతీ ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకు గాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకు గాను 39 పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక మార్పులతో కొత్త తరం డిజైర్‌ను మారుతీ సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబర్ 11న ధర, ఇతర వివరాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతీ సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



ప్రజాభూమి



# సీఎం రేవంత్‌కి 'మెగా' విషెస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు. ప్రధాన మంత్రి చిరంజీవి, మెగాస్టార్ చిరంజీవి ఏమన్నారంటే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (శుక్రవారం) పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు X ఖాతా భాకాంక్షలు తెలిపారు. ఇక టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి X వేదికగా 'గౌరవనీయులైన సీఎం గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రానున్న సంవత్సరం మీకు అద్భుతంగా ఉండాలి. ప్రజాసేవలో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా' అంటూ ట్వీట్ చేశారు.

# కాటేరమ్మ జాతరకు సిద్ధం కండి..

ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే..



**ప్రభాస్** కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే..ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హెూంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషయల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది. అయితే ప్రభాస్ ఇప్పటికే మారుతి 'ది రాజా సాబ్', హను రాఘవపూడి సినిమా, సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్', నాగ్ అశ్విన్ 'కల్కి 2', ప్రశాంత్ నీల్ 'సలార్ 2' సినిమాలతో బిజీగా ఉంటె కొత్త డైరెక్టర్లు ఎవరనుకుంటున్నారా? 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గా క్రేజ్ సంపాదించున్న ప్రశాంత్ వర్మ, 'విక్రమ్' సినిమాతో సంచలనం సృష్టించిన 'లోకేష్ కనగరాజ్' దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నట్లు టాక్. ఈ రెండు సినిమాలు హెూంబలే ఫిల్మ్స్ బ్యానర్ లోనే తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇక సినిమాలతో కొత్త సినిమాటిక్ యూనివర్స్‌ని నిర్మించేందుకు హెూంబలే ఫిల్మ్స్ ప్లాన్ చేస్తోంది.



# 'శాంతాబాయి' అసలు పేరు

సోషల్ మీడియా వచ్చాకా ఎంతో మంది సెలబ్రిటీస్ పుట్టుకొస్తున్నారు. ఎదో ఒక వీడియో, రీల్ తో ఫేమస్ అయ్యి ట్రెండ్ అవుతున్నారు. అయితే సోషల్ మీడియా స్ట్రోమ్ లేని కాలంలోనే దేశవ్యాప్తంగా స్ట్రోమ్ క్రియేట్ చేసిన శాంతాబాయి మీకు గుర్తుందా? ఎందుకు ఉండద్దు 2015 నుండి తెలుగు రాష్ట్రాలలో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి డీజే ఫంక్షన్స్ లో మోగిన పాట 'శాంతాబాయి శాంతాబాయి'. సోషల్ మీడియా స్ట్రోమ్ వచ్చాక కూడా తన క్రేజ్ పడిపోలేదు. సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్ గా ఉంటూ.. ఓల్డ్ అండ్ న్యూ సాంగ్స్ తో ట్రెండ్ అవుతోంది. అయితే చాలామందికి 'శాంతాబాయి' నేపథ్యం, ఒరిజినల్ పేరు తెలియవు. ఇంతకీ ఆమె ఒరిజినల్ పేరు ఏంటంటే.. జానపద, లోకల్ సాంగ్స్ చేస్తూ కెరీర్ స్టార్ట్ చేసిన 'శాంతాబాయి'ది మహారాష్ట్ర. 2015లో ఆమె 'శాంతాబాయి' అనే మరాఠి సాంగ్‌తో సెన్సేషనల్ వైరల్‌గా మారి దేశం మొత్తం 'శాంతాబాయి'గా పరిచయమైంది. ఈమె అసలు పేరు రాధికా పటేల్. ప్రస్తుతం ఆమె ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికలుగా రీల్స్, వీడియోలు చేస్తూ ట్రెండ్ అవుతున్నారు.



## జరగండి జరగండి 'కియారా అద్వానీ' వచ్చేసింది

నవంబర్ 9న లక్నోలో 'గేమ్ చేంజర్' మూవీ టీజర్‌ను రిలీజ్‌కు భారీ సన్నాహాలు చేశారు. దీంతో వరుసగా ఎదో ఒక అప్డేట్ వదులుతూ.. మూవీ టీమ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కియారా అద్వానీ పోస్టర్ రిలీజ్ చేసి ఆడియెన్స్‌తో వావ్ అనిపిస్తున్నారు. ఆ పోస్టర్ ఎలా ఉందంటే.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జనవరి 10, 2025న మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను రిలీజ్‌కు భారీ సన్నాహాలు చేశారు. దీంతో వరుసగా ఎదో ఒక అప్డేట్ వదులుతూ.. మూవీ టీమ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కియారా అద్వానీ పోస్టర్ రిలీజ్ చేసి ఆడియెన్స్‌తో వావ్ అనిపిస్తున్నారు. ఆ పోస్టర్ ఎలా ఉందంటే.. శంకర్ సినిమాలో హీరోయిన్ అంటే మినిమమ్ ఒక రేంజ్‌లో ఉంటుంది. ఇక ఆయన ప్రేజెంట్ చేసే విధానం, విజువల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లోను కియారా బ్లూ కలర్ డ్రెస్‌లో చాలా గ్లామరస్‌గా కనిపించారు. దీంతో ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి.

హీరోగా చేతన్ మద్దినేని ఇప్పటికే నాలుగైతు చిత్రాల్లో హీరోగా నటించాడు. ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ సారి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ధూం ధాం'తో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చారు. మరి అతని ప్రయత్నం ఏమేరకు ప్రేక్షకుల్ని మెప్పించింది.. ధూంధాం నిజంగానే దుమ్ము రేపిందా అన్నది రివ్యూలో చూద్దాం.

# చేతన్ కృష్ణ ధూమ్ ధామ్




సినిమా ఇండస్ట్రీకి కొత్త నీరు రావాలి అంటుండే వారు దివంగత దర్శకరత్న దాసరి నారాయణరావు. ఇండస్ట్రీకి కొత్త కథలు, దర్శకనిర్మాతలు వచ్చినప్పుడే ఇండస్ట్రీ కళకళలాడుతుందని ఆయన తరచూ చెబుతుండేవారు. గత కొన్నేళ్ల చూస్తే చిత్ర రంగానికి కొత్త నీటి హవా ఎక్కువ నడుస్తోంది. కంటెంట్ బావుంది అనిపిస్తే కొత్త, పాత అని ఏమీ లేదు. ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. హీరోగా చేతన్ మద్దినేని ఇప్పటికే నాలుగైతు చిత్రాల్లో హీరోగా నటించాడు. ఆశించిన ఫలితం దక్కలేదు. ఈ సారి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ధూం ధాం'తో ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చారు. మరి అతని ప్రయత్నం ఏమేరకు ప్రేక్షకుల్ని మెప్పించింది.. ధూంధాం నిజంగానే దుమ్ము రేపిందా అన్నది రివ్యూలో చూద్దాం.

**కథ:** కార్తీక్ (చేతన్ కృష్ణ), రామరాజు (సాయికుమార్) తండ్రీ కొడుకులు. ఒకరంటే ఒకరికి ప్రాణం. తండ్రి మాటలను ఇంచు కూడా దాటడు కార్తీక్. ప్రతీ విషయంలోనూ తన కొడుకే నెంబర్ వన్‌గా ఉండాలన్నది రామరాజు కోరిక. అయితే.. వీరిద్దరి మధ్య ఓ అమ్మాయి ప్రవేశిస్తుందని, వాళ్ల వల ఒకరికి ఒకరు దూరం అవుతారని ఓ జ్యోతిష్యుడు (పృథ్వీ) చెబుతాడు. అనుకొన్నట్టుగానే సుహానా (హెబ్బా పటేల్) కార్తీక్‌కు పరిచయం అవుతుంది. తనతో ప్రేమలో పడతాడు. సుహానా వల్ల ఈ తండ్రీ కొడుకులు విడిపోయారా? అసలేం జరిగింది అన్నది కథ.

**విశ్లేషణ:** రెండు కుటుంబాలు, పెళ్లి నేపథ్యంలో సాగే సింపుల్ కథ ఇది. అయితే ఇందులో చాలా లేయర్లు ఉన్నాయి. తండ్రీ కొడుకుల మధ్య అనుబంధంతో మొదలైన కథ నుంచి టిపికల్ లవ్‌స్టోరీ వైపు వెళ్తుంది. కథానాయిక ఆడిన దాగుడుమూతలు చూస్తే విమెన్ సెంట్రిక్ సినిమాలాగా అనిపిస్తుంది. ఆ తరవాత వీరిద్దరి కథలో మరో అమ్మాయి అడుగుపెడుతుంది. దాంతో కథ ట్రయాంగిల్ స్టోరీలా అనిపిస్తుంది. తదుపరి ఓ ఊరు, అక్కడ రథం, ఓ విగ్రహం పోవడం ఇలా రకరకాలా ట్రాక్‌లు తెరపైకి వస్తాయి. అయితే ఇక్కడ దర్శకుడు ఏదో ఒక అంశాన్ని తీసుకోకుండా వరుసగా నాలుగైదు ట్రాక్‌లు తీసుకుని కంగాళీ చేశాడు. ఇవన్నీ తెరపై వన్ బై వన్ చూడటానికి ఇబ్బందిగా ఉంటుంది. అసలు ఊరి కథ, విగ్రహం ఎపిసోడ్‌ను ఎలివేట్ చేసుంటే కథ ఒక ఫ్లోలో నడిచేది. ఆ సీన్‌ను సింపుల్‌గా చూపించి వదిలేశారు. అక్కడితో ఫస్టాఫ్ సోసోగా సాగిన భావన కలుగుతుంది.. ద్వితీయార్థంలో పెళ్లి ఎపిసోడ్ జోష్ తీసుకొస్తుంది. సందర్భం ఏదైనా 'ఎక్స్‌ప్రెషన్ ముఖ్యం' అంటూ వెన్నెల కిశోర్ చేసే సన్నివేశాలు వినోదాన్ని పంచాయి. ఎన్టీఆర్‌బీ ఏయన్నార్‌బీ కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణలను ఇమిటేట్ చేసిన సన్నివేశం హిలేరియస్‌గా నవ్వించింది. పెళ్లి అనుకున్నప్పటి నుంచి తెరపై కనిపించే ప్రతి పాత్ర చక్కని కామెడీ పంచింది. ఈ సినిమాకు గోపీ సుందర్ రచయిగా వ్యవహరించారు. ఆయన తాలుక హ్యూమర్ బాగానే కనిపించింది. సెకెండాఫ్‌లో శ్రీను వైట్ల సినిమాల సన్నివేశాలను పోలిన సన్నివేశాలు కనిపించాయి. సంగీత్ తర్వాత వచ్చే మందు సిట్టింగ్ సీన్ చూస్తే ఢీ సినిమాలో బ్రహ్మానందం సన్నివేశం గుర్తొస్తుంది. పోలిక ఉన్నా వెన్నెల కిశోర్ వల్ల ఫన్ అయితే క్రియేట్ అయింది. విలన్ గ్యాంగ్ మధ్యన హీరో ఉంటూ, వాళ్లతో ఆడుకోవడం అనే ఫార్ములా కూడా ఇందులో కనిపించింది. గోపీ మోహన్ ఆ సన్నివేశాల్ని ఇప్పటికి వదలలేకపోతున్నారనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో యూరప్ ఎపిసోడ్ రొటీన్‌గా అనిపిస్తుంది. ఇంకా బాగా రాసుకుని ఉంటే బావుండేది. ఇంట్రవెల్ బ్యాంగ్ లో ఓ ఛేజ్ ఉంటుంది. హీరో గ్యాంగ్‌ను రౌడీలు వెంబడిస్తాఉ. వారి సేవ్ అయ్యే సీన్ అతికినట్లు ఉండదు.

నటీనటుల విషయానికొస్తే.. చేతన్ ఇప్పటికే పలు చిత్రాల్లో నటించిన అనుభవం ఉంది. కానీ ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో అతను చాలా ఇంప్రూవ్ కావాలి. తెర నిండా సీనయిర్ ఆర్టిస్ట్‌లు చాలామందే ఉన్నారు. వారిలో చేతన్ ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీలో తేలిపోయినట్లు అనిపిస్తుంది. అందంగా ఉన్నాడు, యాక్టింగ్ ఈజ్ ఉంది. అయితే కాస్త బెటర్‌మెంట్ ఉండాలి. హెబ్బా పటేల్ హీరోయిన్‌గా యాప్ట్‌గా అనిపించలేదు. మంచి తండ్రిలా సాయి కుమార్ చక్కని నటనే ప్రదర్శించారు. భూపతి బ్రదర్స్‌లో గోపరాజు రమణ చక్కని నటన కనబర్చారు. బెనర్జీ లాంటి సీరియర్ నటుడిని పట్టుకొని 'నీ ఫేస్ లో ఒక్క ఎక్స్‌ప్రెషన్ కూడా పలికి చావదు' అని మాటి మాటికీ వెన్నెల కిషోర్‌తో అనిపించడం టూమచ్‌గా అనిపిస్తుంది. ఏ మాటకామాటే సెకెండాఫ్ అంతా వెన్నెల కిశోర్ తన భుజాన వేసుకున్నాడు. అతను తెరపై కనిపించిన ప్రతిసారీ రీఫ్రెష్‌గా అనిపిస్తుంది. అతని టైమింగ్ సినిమాకు ఎసెట్‌గా నిలిచింది. ప్రవీణ్‌బీ గిరి, నవీన్ తదితరులు పరిధి మేరకు నటించారు. ఇక టెక్నికల్‌గా, విజువల్‌గా సినిమా గ్రాండ్‌గా ఉంది. ముఖ్యంగా కెమెరా వర్క్ గురించి మాట్లాడుకోవాలి. సినిమాటోగ్రాఫర్ ప్రతి సన్నివేశాన్ని కలర్‌ఫుల్‌గా తెరకెక్కించారు. కెమెరా పనితనం సినిమాకు గ్రాండియర్ తీపుకొచ్చింది. ఇది చిన్న సినిమా అనే భావన ఎక్కడా కలగలేదు. ఎలాంటి సినిమాకైనా మినిమమ్ గ్యారెంటీ మ్యూజిక్ ఇచ్చే గోపీ సుందర్ ఈ సినిమాకు సంగీతం అందించడం ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకోవాలి. పాటలు వినసొంపుగా ఉన్నాయి. ఆర్ఆర్ కూడా చక్కగా కుదిరింది. సంగీత్ పాట మాస్‌కి విపరీతంగా నచ్చుతుంది. విపరీతమైన ఎక్స్‌పెక్టేషన్స్ లేకుండా సినిమాకు వెళ్తే కాసేపు నవ్వుకుని బయటకు రావచ్చు.



# సూపర్ సామ్సన్

## సెంచరీతో చెలరేగిన భారత ఓపెనర్ .. తొలి టి20లో భారత్ ఘన విజయం

## 61 పరుగులతో దక్షిణాఫ్రికా చిత్తు.. రేపు రెండో టి20 మ్యాచ్

దాదాపు నెల రోజుల క్రితం హైదరాబాద్ టి20 మ్యాచ్‌లో అద్భుత సెంచరీతో అలరించిన సంజు సామ్సన్ అదే ఫామ్‌ను కేప్‌టౌన్ వరకు తీసుకెళ్లాడు. వేదిక మారినా, ప్రత్యర్థి మారినా అదే దూకుడుతో సిక్సర్ల వర్షం కురిపించిన అతను వరుసగా రెండో శతకంతో మెరిసి ఈ ఘనత సాధించిన అరుదైన జాబితాలో చోటు దక్కించుకు న్నాడు. సామ్సన్ మెరుపు బ్యాటింగ్ కారణంగా భారీ స్కోరుతో ప్రత్యర్థికి భారత్ సవాల్ విసిరింది. ఆపై చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని కుప్పకూల్చి సిరీస్‌లో శుభారంభం చేసింది. సొంతగడ్డపై కూడా అన్ని రంగాల్లో సమష్టిగా విఫలమైన సఫారీ టీమ్ ఏమాత్రం ప్రభావం చూపలేక పరాజయాన్ని మూటగట్టుకుంది.

టి20 క్రికెట్ ప్రపంచ చాంపియన్ భారత్ తమ స్థాయికి తగ్గ ప్రదర్శనతో మరోసారి దక్షిణాఫ్రికాపై పైచేయి సాధించింది. శుక్రవారం కింగ్స్‌మీడ్ మైదానంలో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (50 బంతుల్లో 107బీ 7 ఫోర్లు, 10 సిక్సులు) సెంచరీతో చెలరేగగా... హైదరాబాద్ బ్యాటర్ ఠాకూర్ తిలక్‌వర్మ (18 బంతుల్లో 33బీ 3 ఫోర్లు, 2 సిక్సులు) కూడా రాణించాడు. అనంతరం దక్షిణాఫ్రికా 17.5 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. క్లాసెన్ (25)దే అత్యధిక స్కోరు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ చెరో 3 వికెట్లు తీశారు. సిరీస్‌లో భారత్ 1-0తో ముందంజ వేయగా, రెండో టి20 మ్యాచ్ జిఖెబెర్హాలో ఆదివారం జరుగుతుంది.

**మెరుపు భాగస్వామ్యాలు...**

జాన్సెన్ వేసిన తొలి ఓవర్లో 2 పరుగులే వచ్చినా... ఆ తర్వాతి రెండు ఓవర్లలో భారత్ 22 పరుగులు రాబట్టింది. అభిషేక్ శర్మ (7) విఫలం కాగా, సామ్సన్ తన దూకుడుతో వేగంగా పరుగులు రాబట్టాడు. అతనికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (17 బంతుల్లో 21బీ 2 ఫోర్లు, 1 సిక్స్) జత కలవడంతో స్కోరు దూసుకుపోయింది. పవర్‌ప్లేలో జట్టు 56 పరుగులు సాధించింది. జాన్సెన్ ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన సామ్సన్... పీటర్ ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లతో 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. సామ్సన్, సూర్య రెండో వికెట్‌కు 37 బంతుల్లో 66 పరుగులు జోడించారు. ఆ తర్వాత సామ్సన్, తిలక్ కలిసి ధాటిని కొనసాగిస్తూ సఫారీ బౌలర్లపై చెలరేగారు. క్రూగర్ ఓవర్లో తిలక్ వరుసగా ఫోర్, సిక్స్ బాదాడు. మరోవైపు మహరాజ్ బౌలింగ్‌లో లాంగాఫ్ దిశగా సింగిల్ తీయడంతో సామ్సన్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మూడో వికెట్‌కు 77 పరుగులు (34 బంతుల్లో) జత చేసిన అనంతరం తిలక్ వెనుదిరిగాడు. ఆ తర్వాత ఒక్కసారిగా భారత బ్యాటింగ్ నెమ్మదించింది. 16 పరుగుల వ్యవధిలో సామ్సన్, హార్దిక్ పాండ్యా (2), రింకూ సింగ్ (11) అవుట్ కావడం జట్టు స్కోరు వేగానికి బ్రేక్ వేసింది. చివరి 5 ఓవర్లలో భారత్ 35 పరుగులే చేసింది. భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా ఏ దశలోనూ కనీసస్థాయి ఆటను ప్రదర్శించలేదు. టీమ్‌లో ఒక్క బ్యాటర్ కూడా పట్టుదలగా నిలబడలేకపోయాడు. భారత బౌలర్ల జోరుతో పవర్‌ప్లే ముగిసేలోపే సఫారీ స్కోరు 44/3 వద్ద నిలిచింది. ఈ స్థితిలో క్లాసెన్, మిల్లర్ (18) జోడీ ఆదుకుంటుందని జట్టు ఆశలు పెట్టుకుంది. అయితే వరుణ్ చక్రవర్తి ఒకే ఓవర్లో వీరిద్దరిని అవుట్ చేయడంతో సఫారీ గెలుపు దారులు దాదాపుగా మూసుకుపోయాయి. ఆ తర్వాత ఇతర బ్యాటర్లు కొద్దిసేపు పోరాడటం మినహా విజయానికి ఏమాత్రం అవకాశం లేకుండా పోయింది.

# గుడ్ న్యూస్ చెప్పిన కేఎల్ రాహుల్

**టీమిండియా స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. ఈ విషయాన్ని రాహుల్, అతని భార్య అతియా శెట్టి సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. మా అందమైన ఆశీర్వాదం 2025లో రాబోతుందని రాహుల్, అతియా జంట తమ పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్, అతియాల వివాహం 2023, జనవరి 23న జరిగింది.**




వీరికి బాలీవుడ్ మరియు క్రికెట్ సర్కిల్స్‌లో అందమైన, అన్యాన్యమైన జంటగా పేరుంది. రాహుల్ శ్రీమతి అతియా ప్రముఖ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి గారాలపట్టి అన్న విషయం తెలిసిందే. అతియా కూడా పలు బాలీవుడ్ సినిమాల్లో నటించింది. వీరిద్దరు కొంతకాలం పాటు డేటింగ్ చేసి ప్రేమ వివాహం చేసుకున్నారు.

కాగా, ప్రస్తుతం కేఎల్ రాహుల్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నాడు. రాహుల్.. ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు తరఫున ఆడుతున్నాడు. రాహుల్ ఇటీవలికాలంలో పేలవ ప్రదర్శనలు చేస్తూ ముప్పేట దాడిని ఎదుర్కొంటున్నాడు. వరుస వైఫల్యాల నేపథ్యంలో రాహుల్ భారత టెస్ట్ జట్టులో చోటు కోల్పోయాడు.

రాహుల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లోనూ ఘోరంగా విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో రాహుల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో నాలుగు, పది పరుగులు చేశాడు. ఇటీవలికాలంలో రాహుల్‌కు ఆట పరంగా ఏదీ కలిసి రావడం లేదు. రాహుల్‌ను తన ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ కూడా వేలానికి వదిలేసింది.

ఇదిలా ఉంటే, భారత టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా త్వరలో రెండో బిడ్డకు తండ్రి కాబోతున్నాడని తెలుస్తుంది. రోహిత్ భార్య రితక డెలివరీకి సిద్ధంగా ఉండటంతోనే రోహిత్ ఆస్ట్రేలియాతో జరిగే తొలి టెస్ట్‌కు దూరం కానున్నాడని ప్రచారం జరుగుతుంది.




## గోల్స్ సునామీ సృష్టించిన తమిళనాడు..

# 60 నిమిషాల్లో 43 గోల్స్

జాతీయ పురుషుల సీనియర్ హాకీ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య తమిళనాడు జట్టు ఆటగాళ్లు ఊహించనిరీతిలో అండమాన్ నికోబార్ జట్టుపై గోల్స్ సునామీ సృష్టించారు. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నీలో నాలుగు క్వార్టర్ల పాటు 60 నిమిషాలు జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 43 గోల్స్ సమోదయ్యాయి.

తమిళనాడు 43%-%0తో అండమాన్ నికోబార్ జట్టుపై జయభేరి మోగించింది. కెప్టెన్ కార్తీ సెల్వం 13, సోమన్న, సుందరపాండి చెరో 9 గోల్స్ తుఫాన్ సృష్టించారు. మారీశ్వరన్ శక్తివేల్ 6, పృథ్వీ 3, సెల్వరాజ్ కనగరాజ్ రెండు గోల్స్ సాధించారు.

శ్యామ్ కుమార్ ఒక గోల్ చేశాడు. కనీస ప్రతిఘటన చేయలేకపోయిన అండమాన్ జట్టు కనీసం ఖాతా తెరువక పోవడమే విడ్డూరంగా ఉంది. మరో మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్... మధ్యప్రదేశ్ ధాటికి చేతులెత్తేసింది. ఏపీ జట్టును ఖాతా తెరవనీకుండా మధ్యప్రదేశ్ జట్టు 17%-%0తో విజయం సాధించింది.

# కివీస్ చేతిలో చిత్తుగా ఓడిన టీమిండియాకు కపిల్ దేవ్‌సలహా

ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోరంగా ఓడిపోయిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు స్పిన్నర్లపై కూడా అభిమానులు, మాజీలు, నిపుణులు మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ టీమిండియా క్రికెట్లు కీలకమైన సందేహాన్ని ఇచ్చాడు. ప్రాక్టీస్ చేయడం ఒక్కటే బ్యాటర్లు మెరుగుపడేందుకు ఉన్న ఏకైక మార్గమని అభిప్రాయపడ్డాడు. ఆటగాళ్లు తిరిగి బేసిక్స్‌కు వెళ్లాలని సలహా ఇచ్చాడు.



**ఇటీవల** స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య భారత్ అవమానకర రీతిలో 0-3 తేడాతో ఓడిపోయిన విషయం తెలిసింది. వైట్‌వాష్‌కు గురవడంతో జట్టుపై తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత బ్యాటర్లు, స్పిన్నర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ బ్యాటర్లుగా జట్టులో కొనసాగుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై కూడా అభిమానులు, మాజీలు, నిపుణులు మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో భారత మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ టీమిండియా క్రికెట్లు కీలకమైన సందేహాన్ని ఇచ్చాడు. ప్రాక్టీస్ చేయడం ఒక్కటే బ్యాటర్లు మెరుగుపడేందుకు ఉన్న ఏకైక మార్గమని అభిప్రాయపడ్డాడు. ఆటగాళ్లు తిరిగి బేసిక్స్‌కు వెళ్లాలని సలహా ఇచ్చాడు.

"బేసిక్స్‌కి తిరిగి వెళ్లండి. ప్రాక్టీస్ ప్రాక్టీస్ అండ్ ప్రాక్టీస్. రూమ్‌లో కూర్చొని మెరుగవుతామంటే అది జరిగే పనికాదు. మీరు కష్టకాలంలో ఉన్నారనుకుంటే ప్రాక్టీస్ ఎక్కువగా చేయండి. ఎంత ఎక్కువ ప్రాక్టీస్ చేస్తే అంత మంచిది" కపిల్ దేవ్ సూచించాడు. ఈ మేరకు 'క్రికెట్ నెక్స్ట్'తో మాట్లాడాడు.

భారత జట్టులో మహ్మద్ షమీ లేకపోవడంతో ఒక టెస్ట్‌లో 20 వికెట్లు తీయడం టీమిండియాకు అతిపెద్ద సవాలు అని ఆస్ట్రేలియా మాజీ దిగ్గజం రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. 2018-19, 2020-21లో భారత్ సాధించిన చారిత్రాత్మక విజయాలకు ఆసీస్ జట్టు ముగింపు పలుకుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో చారిత్రాత్మక రీతిలో ఓడిపోయిన భారత్‌ను ఓడించేందుకు ఆస్ట్రేలియాకు మంచి అవకాశం ఉందని పాంటింగ్ విశ్లేషించాడు. ఐసీసీ రివ్యూ షోలో రికీ పాంటింగ్ మాట్లాడాడు. భారత్‌ను ఓడించే అవకాశాలు మునపటి కంటే ఇప్పుడే అధికంగా ఉన్నాయన్నారు.గాయం కారణంగా షమీ గత నవంబర్ నుంచి దూరంగా ఉన్నాడని పాంటింగ్ గుర్తుచేశాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ కృష్ణ, అన్‌క్యాప్డ్ ప్లేయర్ హర్షిత్ రాణాలతో కూడిన భారత బౌలింగ్ దళంలో షమీ లేకపోవడం పెద్ద లోటును మిగిల్చిందని విశ్లేషించాడు.

# ఢిల్లీ ధమాకా

ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో దబాంగ్ ఢిల్లీ కేసీ అదరగొట్టింది. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 39-26తో తమిళ్ తలైవాస్‌పై ఘన విజయం సాధించింది. లీగ్‌లో తమ కంటే మెరుగైన స్థితిలో ఉన్న తలైవాస్‌పై ఢిల్లీ అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఢిల్లీ తరఫున అషు మాలిక్(12) మరోమారు సూపర్-10 ప్రదర్శనతో విజృంభిస్తే..ఢిఫెండర్లు యోగేశ్(7), అశిష్ మాలిక్(7), మను(5) రాణించారు. మరోవైపు అనూహ్య ఓటమి ఎదుర్కొన్న తలైవాస్ తరఫున నరేందర్(6), సచిన్(4), సాహిల్(4), మోయిన్(4) ఆకట్టుకున్నారు. ఈ విజయంతో దబాంగ్ ఢిల్లీ 24 పాయింట్లతో మూడో స్థానంలోకి వచ్చింది. తలైవాస్ మూడో ఓటమితో 5వ స్థానానికి పరిమితమైంది.

ప్రొ కబడ్డీ లీగ్‌లో రైవలరీ వీక్ రసవత్తరంగా సాగుతున్నది. లీగ్‌లో ముందంజ వేయాలంటే ప్రతీ మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో ప్రతీ జట్టు తుదికంటా పోరాడుతున్నాయి. ఓవైపు ఢిల్లీ వరుస ఓటములతో సతమతమవుతుంటే మరోవైపు తమిళ్ తలైవాస్ ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతున్నది. శుక్రవారం తమిళ్ తలైవాస్‌తో మ్యాచ్‌లో ఢిల్లీ తమదైన దూకుడు కనబరిచింది. స్టార్ రైడర్ నవీన్ గైర్హాజరీలో అషు మాలిక్ ఆకట్టుకున్నాడు. మ్యాచ్ 17వ నిమిషంలో అషు మాలిక్ పాయింట్ల ఖాతా తెరిచాడు. మరోవైపు 14వ నిమిషంలో డూ ఆర్ డై రైడ్‌కు వెళ్లిన నరేందర్‌ను యోగేశ్ ఔట్ చేయడంతో ఢిల్లీకి పాయింట్ వచ్చింది. ఆ తర్వాత రైడ్లలో కూడా నరేందర్ పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ఇదే అదనుగా ఢిల్లీ తమ వ్యూహాలకు పదునుపెట్టింది. ఓవైపు రైడింగ్‌కు తోడు డిఫెన్స్‌తో తలైవాస్‌కు చెక్ పెడుతూ ప్రథమార్థం ముగిసే సరికి ఢిల్లీ 16-10తో స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. ప్రథమార్థంలో పెద్దగా జోరు కనబర్చని ఢిల్లీ రైడర్ అషు మాలిక్..కీలకమైన ద్వితీయార్థంలో పంజా విసిరాడు. రైడ్‌కు వెళ్లడం ఆలస్యం పాయింట్ పక్కా అన్న రీతిలో చెలరేగుతూ ఢిల్లీని ఆధిక్యంలో నిలుపడంలో కీలకమయ్యాడు. 20వ నిమిషంలో డూ ఆర్ డై రైడ్‌కు వెళ్లిన మను..అమిఈర్, అనూజ్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండు పాయింట్లు అందించాడు. ఈ క్రమంలో 18వ నిమిషంలో అషు మాలిక్..సచిన్‌ను ఔట్ చేయడంతో తలైవాస్ తొలిసారి ఆలౌటైంది. ఓవైపు రైడింగ్‌లో అషు మాలిక్ అదరగొడితే డిఫెన్స్‌లో యోగేశ్, అశిష్ మాలిక్..తలైవాస్ పనిపట్టారు.

